సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
ప్రజల అస్త్రం
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
పేజీలు : 6
ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 301 పేజీలు: 6 శనివారం 15-3-2025 వెల: 5/రూ -

**విలేకరులు కావలెను..**

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్. 89193 45606




## నోరు అదుపులో పెట్టుకోకుంటే జగన్‌కు పట్టిన గతే

- కనీసం ప్రతిపక్షహోదా కూడా దక్కలేదు
- ప్రజల సంక్షేమమే పవన్ కళ్యాణ్ లక్ష్యం
- రాబోయే 20 ఏళ్లలో ఏపి స్వర్ణయుగం
- సాధిస్తుంది
- పిఠాపురం జనసేన జయకేతన సభలో నాగబాబు

2లో

## ప్రశాంతంగా ముగిసిన హెూలీ, రంజాన్ ప్రార్థనలు



# నిలబడ్డాం.. 4 దశాబ్దాలటీడీపీని నిలబెట్టాం

- అసెంబ్లీ గేటును కూడా తాకలేవని సవాల్ చేశారు
- చరిచిన ఆ తొడల్ని బద్దలు కొట్టాం: పవన్ కల్యాణ్
- 100% స్ట్రైక్ రేటుతో ఘన విజయం సాధించాం
- 21 మంది ఎమ్మెల్యేలతో అసెంబ్లీలో, ఇద్దరు ఎంపీలతో పార్లమెంటులో అడుగుపెట్టాం
- ఇప్పుడు జయకేతనం ఎగరేస్తున్నాం.. వైసీపీ వాళ్లు మళ్లీ వస్తే తప్పు మనదే అవుతుంది
- రాజకీయాల్లోకి వచ్చి వేల కోట్లు సంపాదన.. ఆ డబ్బు కోసం అన్నాచెల్లెళ్లు కొట్టుకుంటే
- మనకు సమస్య ఎలా అవుతుంది?.. జనసేనకు తెలంగాణ జన్మస్థలం.. ఆంధ్ర కర్మ స్థానం



అసెంబ్లీ గేటును కూడా తాకలేవని మనల్ని చాలెంజ్ చేసి.. చరిచిన ఆ తొడల్ని బద్దలుకొట్టాం.. అసెంబ్లీలో 21 మంది ఎమ్మెల్యేలు, పార్లమెంటులో ఇద్దరు ఎంపీలతో అడుగుపెట్టాం. దేశమంతా తలతిప్పి తిరిగి చూసేలా వంద శాతం స్ట్రైక్‌రేట్‌తో ఘన విజయం సాధించాం. ఎన్డీయే ప్రభుత్వాన్ని నిలబెట్టాం. ఈ రోజు జయకేతనం ఎగరేస్తున్నాం.

– పవన్ కల్యాణ్

అమరావతి, మార్చి 14(ఆంధ్రజ్యోతి): 'అసెంబ్లీ గేటును కూడా తాకలేవని మనల్ని చాలెంజ్ చేసి.. చరచిన ఆ తొడల్ని బద్దలుకొట్టాం.. అసెంబ్లీలో 21 మంది ఎమ్మెల్యేలు, పార్లమెంటులో ఇద్దరు ఎంపీలతో అడుగుపెట్టాం. దేశమంతా తలతిప్పి తిరిగి చూసేలా వంద శాతం స్ట్రైక్‌రేట్‌తో ఘన విజయం సాధించాం. ఎన్డీయే ప్రభుత్వాన్ని నిలబెట్టాం. ఈ రోజు జయకేతనం ఎగరేస్తున్నాం' అని జనసేన అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రకటించారు. జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కాకినాడ జిల్లా పిఠాపురం చిత్రాడలో నిర్వహించిన 'జయకేతనం' సభలో ఆయన ప్రసంగించారు. తొలుత తమిళంలో ప్రసంగం మొదలుపెట్టారు.'భయం లేదు. భయం లేదు.. భయమన్నది లేనే లేదు. ఒక దుర్నీతి దుర్జన లోకమంతా ఎదురొచ్చినా భయం లేదు.. భయం లేదు కాబట్టే అసలే చీకటి.. గాఢాంధకారమైన వెళ్లే దారంతా గోతులు గుంతలు,

- మిగతా 2వ పేజీలో

## పాలన చేతగాకే.. గొంతునొక్కుతున్నారు

- అసెంబ్లీలో జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్‌పై బీఆర్ఎస్ నిరసన
- రాష్ట్రవ్యాప్తంగా సీఎం, ప్రభుత్వ దిష్టిబొమ్మల దహనం
- ర్యాలీలు, రాస్తారోకోలు, ధర్నాలతో ఆందోళన..
- పలుచోట్ల బీఆర్ఎస్ శ్రేణులను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- ప్రభుత్వ తీరును ప్రజాకోర్టులోనే తేల్చుకుంటాం: కేటీఆర్

2లో



హైదరాబాద్: శాసనసభ బడ్జెట్ సమావేశాల నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జి.జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేయడంపై బీఆర్ఎస్ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలన చేతగాకనే అసెంబ్లీలో ప్రతిపక్షం గొంతునొక్కుతోందని మండిపడింది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు పిలుపు మేరకు శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాయి.సీఎం రేవంత్, కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మలతో ర్యాలీలు నిర్వహించి దహనం చేశాయి. జగదీశ్‌రెడ్డిని అసెంబ్లీ నుంచి బయటికి పంపడం అప్రజాస్వామికమని.. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తున్న బీఆర్ఎస్ నేతల గొంతు నొక్కేందుకు సీఎం రేవంత్ సస్పెన్షన్లను ఆయుధంగా మలుచుకున్నారని మండిపడ్డాయి. ఈ క్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు పలు చోట్ల రాస్తారోకోలు, ధర్నాలు చేయగా... పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని



## గ్రీన్‌కార్డు పొందినంత మాత్రాన శాశ్వత నివాసం లభించదు

ఆ విషయాన్ని అమెరికన్లమైన మేం నిర్ణయిస్తాం: జేడీ వాన్స్

2లో

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేళ

# గందరగోళం

- ఇందిరమ్మ గ్రామీణ ప్రాంత అర్హుల జాబితాపై కేంద్రం మెలిక
- తాము రూపొందించిన యాప్‌తో సర్వే చేస్తేనే వివరాలు తీసుకుంటామని స్పష్టీకరణ
- మళ్లీ సర్వే చేసి వివరాలు ఇవ్వాలని సూచన
- కేంద్ర నిబంధనల మేరకే సర్వే చేశామని, ఆమోదించాలని కోరిన రాష్ట్ర ప్రభుత్వం



హైదరాబాద్: రాష్ట్రంలో పేదల ఇళ్లకు సంబంధించిన ఇందిరమ్మ పథకం అమలు విషయంలో కేంద్ర%-%రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మళ్లీ పేచీ నెలకొంది. గ్రామీణ ప్రాంత ఇళ్లకోసం అందిన సుమారు 30 లక్షల దరఖాస్తులపై సర్వే చేసిన రాష్ట్ర ప్రభుత్వం.. 23 లక్షల దరఖాస్తుదారులను అర్హులుగా గుర్తించి, జాబితా సిద్ధం చేసింది. ఆ దరఖాస్తులను కేంద్ర ప్రభుత్వానికి అందజేసింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సర్వేను తాము పరిగణనలోకి తీసుకోబోమని.. తాము రూపొందించిన మొబైల్ అప్లికేషన్ ఆధారంగా మళ్లీ సర్వే చేసి వివరాలు అందజేయాలని కేంద్రం తేల్చిచెప్పింది. దీనితో కంగుతినడం రాష్ట్ర ప్రభుత్వం వంతు అయింది. అన్ని లక్షల దరఖాస్తులకు సంబంధించి కేంద్ర యాప్‌తో మళ్లీ సర్వే చేయటం ఇప్పటికిప్పుడు

2లో

## గ్రూప్-3 టాపర్లూ పురుషులే..

- టాప్-10లో ర్యాంకుల్లో 9 మంది వారే
- ఫలితాలు విడుదల చేసిన టీజీపీఎస్సీ.. 2,49,557 మంది జనరల్ ర్యాంకుల ప్రకటన
- అత్యధిక మార్కులు 339 (75.38)తో ప్రథమ ర్యాంకు సాధించిన అర్జున్‌రెడ్డి
- ఓఎంఆర్ షీట్లు నెల రోజులు ఆన్‌లైన్‌లో.. పారదర్శకంగా ప్రక్రియ: బుర్రా వెంకటేశం

హైదరాబాద్, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) పోటీ పరీక్షల ఫలితాల్లో పురుషుల హవా కొనసాగుతోంది. గ్రూప్-3 పరీక్ష ఫలితాల్లోనూ వారే టాపర్లుగా నిలిచారు. గతేడాది నవంబరు 17, 18వ తేదీల్లో నిర్వహించిన

2లో



## కచ్చితంగా ద్విభాషా విధానం అమలు

చెన్నై, ఐతమిళనాడు వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్లస్ టూ(ఇంటర్) చదివే విద్యార్థులకు ఉచితంగా ల్యాప్‌టాపులు లేదా ట్యాబ్‌లు అందజేయనున్నట్లు స్టాలిన్ ప్రభుత్వం ప్రకటించింది. శుక్రవారం ఉదయం అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన రాష్ట్ర ఆర్థికమంత్రి తంగం తెన్నరసు ఈమేరకు ప్రకటించారు. అదేవిధంగా

ప్రజల అస్త్రం

శనివారం
15-3-2025

# నిలబడ్డాం.. 4 దశాబ్దాలటీడీపీని నిలబెట్టాం

(మొదటి పేజీ తరువాయి)

యలు అగాధాలున్నా.. ఇళ్లేమో దూరమైనా... చేతిలో దీపం లేకపోయినా గుండె ధైర్యమే కవచంగా ధరించిన వాడిని గనుకే.. అన్నీ ఒక్కడినే అయి.. 2014లో జనసేన స్థాపించా. ఓటమి భయం లేదు కాబట్టి 2019లో పోటీ చేశాం. ఓడినా అడుగు ముందుకే వేశాం. మనం నిలబడ్డాం. పార్టీని నిలబెట్టాం. మనం నిలదొక్కుకున్నాం.. నిలదొక్కుకోవడమే కాకుండా నాలుగు దశాబ్దాల టీడీపీ పార్టీని నిలబెట్టాం. మనం 2019లో ఓడినప్పుడు మీసాలు మెలేశారు.. జబ్బలు చరిచారు.. తొడలు కొట్టారు.. ఆడపడుచులను అవమానించారు..ప్రజలను నిరంతరం హింసించారు. ఇదేం న్యాయమని ప్రశ్నిస్తే గొంతెత్తితే వారిపై కేసులు పెట్టారు.. జైల్లో పెట్టారు. నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నాయకుడిని అక్రమ కేసుల్లో బం?ధించారు. టీడీపీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు రోడ్డు మీదకు రావాలంటేనే భయపడేలా చేశారు. ఇక నాలాంటి వాడిని తిట్టని తిట్టు లేదు. పాల్జేయని అవమానం లేదు.. చేయని కుట్ర లేదు.. వేయని కుతంత్రం లేదు' అని అన్నారు. దేశం కోసం చనిపోవడానికి సంసిద్ధంగా ఉన్నానన్నారు. ఇంకా ఏమన్నారంటే.. పవన్ కల్యాణ్ అవసరాలకు ఎలా పడితే అలా మార్చేస్తారని.. లెఫ్ట్, రైట్, సెంటర్ అంటూ మారిపోతున్నారని ఓ హిందీ పత్రికలో ప్రచురించారు. నేను చేగువేరాను ప్రేమిస్తా.. నారాయణగురును గౌరవిస్తా. నేను ఎలా పడితే అలా మార్చేస్తే ఏడు సినిమాలతో సూపర్ స్టార్ అవుతానా? 2007లో కామన్ మ్యాన్ ప్రొటెక్షన్ ఫోర్స్ పెట్టాను. అప్పుడు చేగువేరా,




జయప్రకాశ్ నారాయణ, బాలగంగాధర్ తిలక్, మదర్ థెరిస్సా, భగత్‌సింగ్‌ను స్ఫూర్తిగా తీసుకున్నాను. నేను కాలేజీలు, యూనివర్సిటీలకు వెళ్లలేదు. కానీ జ్ఞానాన్ని సముపార్జించడాన్ని చిన్నప్పటి నుంచీ ఆపలేదు. నిత్యం నేర్చుకుంటూనే ఉన్నాను. చరిత్ర, సంస్కృతి, విదేశీ వ్యవహారాలు, ఫిలాసఫీ, సామాజిక, చారిత్రక, రాజకీయ అవగాహన లేకుండా ఎందుకు పార్టీ పెడతాను? దేశ విభజన, తిరుగుబాటు, విప్లవవీరుల గురించి చదవకుండా, అర్థం చేసుకోకుండా పార్టీ పెట్టేస్తామా? వీటి కోసం ప్రత్యేకంగా తెల్లగెడ్డం. సామాన్యుడికి అర్థం కాని లిటరేచర్‌తో మాట్లాడాలా? మీరే నా బంధం.. అనుబంధం, జనసేనాని రక్తసంబంధం.. మనందరికి కీలక కర్తవ్యం ఉంది. రాజకీయ ప్రస్థానంలో అలుపెరిగిన పోరాటం చేసిన తర్వాత లభించిన చరిత్రాత్మక విజయం ఇది. ఈ విజయం పసిబిడ్డ లాంటిది. ఈ బిడ్డను మనం జాగ్రత్తగా కాపాడుకోవాలి. చాలా జాగ్రత్తగా చూసుకోవాలి. బాధ్యతతో కాపాడుకోవాలి. అలా కాపాడుకోగలిగితే అదే పెద్దదై సమాజాన్ని కాపాడుతుంది. ఈ బిడ్డను మనందరం కంటికి రెప్పలా కాపాడుకోవాలి. జనసేన సైనికులూ.. మీరు జాగ్రత్తగా, బాగుంటే మేమూ బాగుంటాం. మీరే మమ్మల్ని కూడా క్రమశిక్షణలో పెట్టాలి.

భరత భూమి నేర్పిందో.. ప్రజా కోర్టు నేర్పిందో.. నిజమేమిటో కానీ ఒంటి చేత్తో శత్రువుపై దుమికే శక్తి ఉంది.. అని చెప్పిన దాశరథి కృష్ణమాచార్య మాట బలం తెలంగాణకే కాదు.. నెల్లూరులో చదువుకున్న నాకు కూడా ఉంది. అందుకే అలా జనసేన స్థలం తెలంగాణ అయింది. కర్మ స్థలం ఆంధ్రా అయింది. రుద్రవీణ వాయిస్తా.. అగ్నిధారలు కురిపిస్తా. తిరుగుబాటు జెండా పట్టిస్తా.. దుష్టపాలన నుంచి విముక్తి కల్పిస్తా అన్న కృష్ణమాచార్య మాటలు.. నాకే కాదు.. మబ్బుల్లో పరుగెత్తే పిడుగులు. వేట కోసం బయటకు వచ్చిన కొదమ సింహాల్లాంటి పార్టీ నాయకులు, కార్యకర్తలకు కూడా ఊతం ఇచ్చాయి. ఊతమివ్వడం వల్లనే 2024 ఎన్నికల్లో దాష్టీక ప్రభుత్వాన్ని దించి. ఎన్డీయేని గెలిపించారు. అందుకే మీ అందరికీ గుండెల లోతుల్లో నుంచి ధన్యవాదాలు. కోటి దివిటీల కాంతి జ్యోతి తెలంగాణకు కరెంటు షాక్ తగిలి చనిపోబోయిన నాకు కొండగట్టు ఆంజనేయుడి దయ.. తెలంగాణ అన్నదమ్ముల దీవెన నాకు పునర్జన్మనిచ్చింది.అలాంటి తెలంగాణ తల్లికి వందనాలు.

# ప్రశాంతంగా ముగిసిన హెూలీ, రంజాన్ ప్రార్థనలు

న్యూఢిల్లీ: దేశమంతటా హెూలీ సంబరాలు అంబరాన్నంటాయి. జనం రంగుల్లో మునిగితేలారు. పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ మిఠాయిలు పంచుకున్నారు. హెూలీ రంగులతో ఇళ్లు, వీధులు కొత్తరూపు సంతరించుకున్నాయి. చిన్నాపెద్ద అనే తేడా లేకుండా ప్రజలంతా ఆనందోత్సాహాలతో గడిపారు. పలువురు రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులు సైతం హెూలీ వేడుకల్లో పాల్గొన్నారు. ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. మరోవైపు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలు రెండో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ ఏడాది హెూలీ, రంజాన్ శుక్రవారం ప్రార్థనలు ఒకేరోజు వచ్చాయి. ఈ నేపథ్యంలో వివిధ రాష్ట్రాల్లో మతపరంగా సున్నితమైన ప్రాంతాల్లో పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసు కోకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. అదనపు బలగాలను రంగంలోకి దించారు. మసీదుల వద్ద పెద్ద సంఖ్యలో సీసీటీవీ కెమెరాలు, బారికేడ్లు ఏర్పాటు చేశారు. కొన్నిచోట్ల డ్రోన్లు సైతం మోహరించారు. కొన్ని ప్రాంతాల్లో మసీదు కమిటీల పిలుపు మేరకు హెూలీ ఉత్సవాలు ముగిసిన తర్వాత మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రత్యేక ప్రార్థనలు ప్రారంభమయ్యాయి. ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్ పట్టణంలో మొఘల్ పాలకుల కాలంనాటి షాహీ జామా మసీదులో గత ఏడాది నవంబర్‌లో సర్వే ప్రారంభించడంతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి.

దీంతో అక్కడ భద్రతపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. రంజాన్ ప్రార్థనలకు ఎలాంటి అవాంతరాలు తలెత్తలేదు. సంభాల్‌లో సంప్రదాయ 'చౌపాయ్ కా జులూస్' శాంతియుతంగా జరిగింది. పోలీసుల చర్యలు సత్ఫలితాలిచ్చాయి. దేశవ్యాప్తంగా హెూలీ వేడుకలు, రంజాన్ ప్రార్థనలు ప్రశాంతంగా ముగియడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేళ గందరగోళం

(మొదటి పేజీ తరువాయి)

అయ్యే పనికాదు. మరోవైపు ప్రభుత్వం ఇప్పటికే ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించింది. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు అందితే.. లబ్ధి దారులకు మొదటి విడత సొమ్ము అందజేసేందుకు సిద్ధమైంది. అలాంటిది కేంద్రం పెట్టిన మెలికతో గందరగోళం మొదలైంది. దాదాపు పుష్కర కాలం తర్వాత రాష్ట్రంలో మళ్లీ ఇందిరమ్మ పేరుతో పేదల ఇళ్ల నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది. గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో తెలంగాణ పరిధిలో దాదాపు 19 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించారు. ఇప్పుడు వచ్చే నాలుగేళ్లలో దాదాపు 20 లక్షల ఇళ్లను నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీనిలో వీలైనన్ని నిధులను కేంద్రం నుంచి పొందాలని నిర్ణయించింది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద 20 లక్షల ఇళ్లను మంజూరు చేయాలని కోరింది.ఎన్ని ఇళ్లు మంజూరు చేస్తుందనేది కేంద్రం ఇప్పటివరకు స్పష్టం చేయలేదు. పైగా ఒక్క ఇల్లు కూడా అనర్హుల చేతికి అందకూడదని, కేంద్రం ఖరారు చేసిన నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, అనర్హులకు ఇళ్లు మంజూరు చేసినట్టు తేలితే నిధులు ఇవ్వబోమని షరతులు పెట్టింది. దీనికి అంగీకరించిన రాష్ట్ర ప్రభుత్వం.. అక్రమాలకు తావు లేకుండా చూడాలని అధికారులను అప్రమత్తం చేసింది. కానీ సర్వే విషయంలోనే ఇప్పుడు చిక్కు వచ్చింది. కేంద్రం రూపొందించిన యాప్‌తో మళ్లీ సర్వే.. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లకోసం ప్రభుత్వానికి దాదాపు 30 లక్షల దరఖాస్తులు అందాయి. కేంద్ర ప్రభుత్వం ఖరారు చేసిన పరిశీలనాంశాల ఆధారంగా అధికార యంత్రాంగం ఇటీవలే దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి.. 23 లక్షల మందిని అర్హులుగా గుర్తించింది. ఇందులో 19.50 లక్షల మంది సొంత జాగా ఉన్నవారుకాగా.. మూడున్నర లక్షల మంది సొంత భూమి లేనివారు. రాష్ట్రం తాజాగా ఈ వివరాలను కేంద్రానికి అందజేసి నిధులు మంజూరు చేయాలని కోరింది. అయితే తాము రూపొందించిన మొబైల్ అప్లికేషన్ ఆధారంగా ఈ సర్వే జరగనందున పరిగణనలోకి తీసుకోబోమని, ఆ మొబైల్ యాప్ ద్వారా మళ్లీ సర్వే చేసి వివరాల జాబితా సమర్పించాలని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. కేంద్రం ప్రామాణికంగా నిర్ధారించిన అంశాలనే పరిగణనలోకి తీసుకుని సర్వే చేశామని, వివరాల్లో ఎలాంటి తేడా ఉండదని.. దీన్ని గుర్తించి ఆ జాబితాను కేంద్ర ప్రభుత్వ యాప్‌తో అనుసంధానించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. అయినా కేంద్రం ససేమిరా అంటున్నట్టు తెలిసింది. దరఖాస్తుల్లో బ్యాంకు ఖాతా, ద్విచక్ర వాహనాలు, పన్ను చెల్లింపు వంటి వివరాలేవీ లేవని, అవి లేకుండా జాబితా తీసుకోబోమని స్పష్టం చేసినట్టు సమాచారం. ఇవి పెద్దగా తేడా చూపే అంశాలు కాదని, ఇళ్లను మంజూరు చేసేనాటికి ఆ వివరాలను కూడా అప్‌లోడ్ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ కోరినట్టు తెలిసింది. కేంద్రం సానుకూలంగా స్పందించి నిధులు ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఆశాభావంతో ఉన్నా... కేంద్రం నుంచి ఇంకా ఎలాంటి స్పష్టత రాలేదు.

పట్టణ ప్రాంత ఇళ్లకు కేంద్రం యూనిట్ కాస్ట్‌ను రూ.లక్షన్నరగా ఖరారు చేసింది. దీనితో వీలైనన్ని ఎక్కువ ఇళ్లను పట్టణ ప్రాంత ఖాతా కింద పొందాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. అయితే దేశవ్యాప్తంగా మంజూరు చేసే పట్టణ ప్రాంత ఇళ్లలో 4 శాతాన్ని తెలంగాణకు ఇస్తామని కేంద్రం స్పష్టం చేసింది. ఇది చాలా తక్కువని, సంఖ్య మరింత పెంచాలని కేంద్రాన్ని రాష్ట్రం కోరింది.కానీ స్పష్టత రావాల్సి ఉంది. ఇక గ్రామీణ ప్రాంత ఇళ్లకు సంబంధించి యూనిట్ కాస్ట్ రూ.73 వేలుగా ఉంది. ఈ నిధులన్నా పొందుదామంటే కేంద్రం పెట్టిన మెలిక కలవరపెడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో ఇంటికి రూ.5 లక్షల ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించింది. కేంద్రం నుంచి సాయం అందని పక్షంలో మొత్తం నిధులను రాష్ట్రమే భరించాల్సి వస్తుంది. అది పెద్ద భారంగా మారుతుందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

# నోరు అదుపులో పెట్టుకోకుంటే జగన్‌కు పట్టిన గతే

పిఠాపురం: పిఠాపురం ప్రజలు, జన సైనికులకు రుణపడి ఉన్నామని జనసేన ముఖ్యనేత, ఇటీవలే ఎమ్మెల్సీగా ఎన్నికైన నాగబాబు అన్నారు. జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాకినాడ జిల్లా పిఠాపురం సమీపంలోని చిత్రాడలో ఏర్పాటు చేసిన 'జయ కేతనం' సభలోనాగబాబు మాట్లాడుతూ.... 'నాయకులు మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఏం జరుగుతుందో చూశాం. నోటిదురుసు ఉన్న నేతకు ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. రాజకీయాల్లో జాగ్రత్తగా మాట్లాడాలని పవన్ చెప్పారు. జగన్ లాంటి హాస్యనటులు ఎన్నో కలలు కన్నారు. మరో 20 ఏళ్ల వరకు జగన్ కలలు కంటూనే ఉండాలని నా సలహా అంటూ చలోక్తులు విసిరారు. జనసేన నేతలు, కార్యకర్తలు, వీర మహిళలకు జనసేన 12వ ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపారు.అధికారం వచ్చింది కదా అని నేతలెవరూ ఇష్టం వచ్చినట్లు మాట్లాడొద్దని సలహా ఇచ్చారు. పవన్ కల్యాణ్ క్రమశిక్షణ కలిగిన నేత. 12 ఏళ్ల ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులు ఆయన ఎదుర్కొన్నారు. పిఠాపురంలో ఘన విజయం సాధిస్తామని పవన్‌కు ముందే తెలుసు. రాబోయే 20 ఏళ్లలో ఆంధ్రప్రదేశ్ స్వర్ణయుగం చూడబోతోంది. పదవులు వచ్చినా, రాకపోయినా ఆయనకు సేవలు చేస్తాం. ప్రజలు బాగోగులు చూసే వ్యక్తి పవన్. అడగకుండానే వరాలు ఇచ్చేది వ్యక్తి పవన్. జనసేనకు ప్రాణవాయువు కార్యకర్తలు, వీర మహిళలు. పవన్‌లా గొప్ప వ్యక్తి కావాలి.. లేకుంటే ఆయనకు అనుచరుడిగా ఉండాలని' చెప్పారు.ప్రజల బాగోగులు చూసే వ్యక్తి పవన్ కల్యాణ్. అలాంటి ఒక గొప్ప వ్యక్తిగా కావాలి.. లేకుంటే ఆయనకు అనుచరుడిగా ఉండాలి. వచ్చే రెండు, మూడు తరాల గురించి ఆలోచించే వ్యక్తి పవన్. దేవుడు అడిగితేనే వరాలిస్తాడు.. కానీ, ఆయన అడగకుండానే వరాలిస్తారు. నాకు ఎమ్మెల్సీ అవకాశం ఇచ్చిన పవన్‌కు కృతజ్ఞతలు. జనసైనికుడిని అని చెప్పుకొనేందుకు గర్వ పడుతున్నా. పిఠాపురంలో పవన్ విజయానికి తానే కారణమని ఎవరైనా అనుకుంటే అది వారి కర్మ' అని నాగబాబు అన్నారు. సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు. ఈ సందర్భంగా 12 ఏళ్ల జన సేన ప్రస్థానంపై ప్రత్యేకంగా రూపొందించిన డాక్యుమెంటరీని వేదికపై ప్రదర్శించారు. జనసేన పార్టీకి చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు, పవన్ అభిమానులు భారీగా తరలివచ్చారు. లక్షలాదిగా తరలివచ్చిన కార్యకర్తల కోసం ప్రత్యేక గ్యాలరీలను పార్టీ వర్గాలు ఏర్పాటు చేశాయి. ఒక్కో గ్యాలరీలో సుమారు 2,500 మంది కూర్చొనేలా సిద్ధం చేశారు.

# గ్రూప్-3 టాపర్లూ పురుషులే..

(మొదటి పేజీ తరువాయి)

గ్రూప్-3 ఫలితాలను టీజీపీఎస్సీ శుక్రవారం ప్రకటించింది. వివిధ ప్రభుత్వ శాఖల్లో మొత్తం 1388 పోస్టుల భర్తీకి సంబంధించి నిర్వహించిన ఈ పరీక్షకు మొత్తం 5,36,400 మంది దరఖాస్తు చేసుకోగా 2,67,921 మంది అన్ని (3) పేపర్లకు హాజరయ్యారు. వీరిలో 18,364 మందిని ఇన్‌వ్యాలీడ్‌గా ప్రకటించారు. మిగతా 2,49,557 మంది జనరల్ ర్యాంకింగ్ వివరాలను కమిషన్ విడుదల చేసింది. అలాగే టాప్-10 జనరల్ ర్యాంకులు, టాప్-10 మహిళా ర్యాంకులను విడుదల చేశారు. టాప్-10 జనరల్ ర్యాంకింగ్స్‌లో తొమ్మిది మంది పురుషులుండగా, ఒక్కరే మహిళ ఉన్నారు. మొత్తం 450 మార్కులకుగాను 339.239 (75.38 శాతం) మార్కులు సాధించి కుకునూరి అర్జున్‌రెడ్డి టాపర్‌గా నిలిచారు. గత జనవరిలో ఈ పరీక్ష ప్రిలిమనరీ కీ విడుదల చేయగా.. అందులో అభ్యర్థుల నుంచి స్వీకరించిన అభ్యంతరాలపై నిపుణుల అభిప్రాయాలు సేకరించామని టీజీపీఎస్సీ తెలిపింది. జనరల్ ర్యాంకింగ్స్ నుంచి అభ్యర్థులను ఎంపిక చేసి ధ్రువపత్రాల పరిశీలనకు పిలుస్తామని కమిషన్ కార్యదర్శి పేర్కొన్నారు. కాగా, గ్రూప్-3 పరీక్ష, సమాధాన పత్రాల పరిశీలన, ఫలితాల వెల్లడిని అత్యంత పారదర్శకంగా నిర్వహించామని కమిషన్ చైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు. పరీక్ష రాసిన అభ్యర్థుల మాస్టర్ క్వశ్చన్ పేపర్‌తోపాటు ఓఎంఆర్ షీట్లను వ్యక్తిగత లాగిన్‌లో అందుబాటులో ఉంచామని, వీటిని ఏప్రిల్ 12 వరకు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అన్నారు. వెబ్‌సైట్‌లో ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే కార్యాలయ పనివేళల్లో ఫోన్ 040-23542185, 23542187 నంబర్లలో సంప్రదించవచ్చని అధికారులు సూచించారు.

పాపన్నపేట: గ్రూప్-3 ఫలితాల్లో 339.239 మార్కులతో టాపర్‌గా నిలిచిన కుకునూరి అర్జున్‌రెడ్డి.. ఇటీవల విడుదలైన గ్రూప్-2 ఫలితాల్లోనూ 18వ ర్యాంకు సాధించారు. తండ్రి నరేందర్‌రెడ్డి గ్రంథాలయంలో లైబ్రేరియన్‌గా పనిచేస్తుండగా.. అర్జున్‌రెడ్డి అదే గ్రంథాలయంలో పరీక్షలకు సన్నద్ధమయ్యారు. మెదక్ జిల్లా పాపన్నపేట మండలానికి చెందిన అర్జున్‌రెడ్డి పదో తగరతి వరకు మెదక్‌లోని సరస్వతీ శిశుమందిర్‌లో చదివారు. ఇంటర్మీడియట్ హైదరాబాద్‌లోని నారాయణ కళాశాలలో, 2013లో బీటెక్ పూర్తి చేశారు. 2014లో వీఆర్వో ఉద్యోగానికి ఎంపికయ్యారు. పదోన్నతి పొందిన ఆయన ప్రస్తుతం మెదక్ కలెక్టరేట్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. కాగా, చిన్నప్పటి నుంచి కలెక్టర్ కావాలని ఉందని, ఆ మేరకే గ్రూప్స్ వైపు అడుగులు వేశానని అర్జున్‌రెడ్డి తెలిపారు.

# గ్రీన్‌కార్డు పొందినంత మాత్రాన శాశ్వత నివాసం లభించదు

న్యూఢిల్లీ, మార్చి 14: గ్రీన్‌కార్డు పొందినంత మాత్రాన వలసదారులకు అమెరికాలో శాశ్వతంగా నివసించే హక్కు లభించదని ఆ దేశ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ అన్నారు. గురువారం ఫాక్స్ న్యూస్ మీడియా చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. గ్రీన్‌కార్డుదారులకు అమెరికాలో నిరవధికంగా ఉండే హక్కు లేదని తెలిపారు. 'ఇది భావ ప్రకటనా స్వేచ్ఛకు సంబంధించిన అంశం కాదు. నా ఉద్దేశం ప్రకారం ఇది జాతీయ భద్రతకు సంబంధించినది. అన్నిటికంటే ముఖ్యంగా మా సమాజంలోకి ఎవరిని కలుపుకోవాలనే విషయాన్ని అమెరికా పౌరులుగా మేము నిర్ణయిస్తాం. ఒక వ్యక్తి అమెరికాలో ఉండకూడదని, ఇక్కడ ఉండటానికి వారికి ఎలాంటి చట్టబద్ధమైన హక్కు లేదని దేశాధ్యక్షుడే నిర్ణయం తీసుకుంటే.. ఇక ఇందులో రెండో ఆలోచనే లేదు' అని వాన్స్ స్పష్టం చేశారు. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధానికి వ్యతిరేకంగా గతంలో జరిగిన నిరసనల్లో పాల్గొన్నందుకు గ్రీన్‌కార్డుదారుడైన కొలంబియా వర్సిటీ విద్యార్థి మహమూద్ ఖలీల్‌ను పోలీసులు శనివారం అరెస్టు చేశారు. ఖలీల్ గ్రీన్‌కార్డును ట్రంప్ ప్రభుత్వం రద్దు చేసిన నేపథ్యంలో వాన్స్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇచ్చారు.

వాషింగ్టన్, మార్చి14: జన్మత: పౌరసత్వంపై ఆంక్షలను పాక్షికంగానైనా అమలు చేయడానికి అనుమతించాల్సిందిగా అమెరికా సుప్రీంకోర్టును ట్రంప్ ప్రభుత్వం కోరింది. ఈ మేరకు ట్రంప్ సర్కారు సుప్రీంకోర్టులో గురువారం అత్యవసర పిటిషన్లు వేసింది. జన్మత: పౌరసత్వాన్ని నిషేధిస్తూ ట్రంప్ ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలపై ఇప్పటికే మేరీల్యాండ్, మసాచుసెట్స్, వాషింగ్టన్ జిల్లా జడ్జీలు నిలుపుదల ఉత్తర్వులు

# కచ్చితంగా ద్విభాషా విధానం అమలు

(మొదటి పేజీ తరువాయి)


తల్లిదండ్రులు లేని పిల్లలకు 18 ఏళ్లు నిండేవరకు ప్రతి నెలా రూ. 2 వేలు అందించనున్నట్టు ప్రకటించారు. చెన్నై సమీపంలో 2 వేల ఎకరాల్లో కొత్త నగరం కడతామని, సుప్రసిద్ధ ఆధ్యాత్మిక నగరమైన రామేశ్వరంలో విమానాశ్రయం నిర్మించేందుకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు. పట్టణ ప్రాంతాల్లో 'కలైంజర్ కనవు ఇల్లమ్ పథకం' కింద రూ.3500 కోట్లతో లక్ష గృహాల నిర్మాణం చేపట్టనున్నట్టు ప్రకటించారు. తమిళ 'తిరుక్కురళ్'ను 45 భాషల్లోకి అనువదించనున్నట్టు ప్రకటించిన మంత్రి.. కేంద్రప్రభుత్వం ఇవ్వబోమని చెప్పిన నిధులను రాష్ట్ర ప్రభుత్వమే సమకూర్చుకుంటుందని, ఖచ్చితంగా ద్విభాషా విధానాన్నే అమలు చేస్తుందని కూడా తేల్చిచెప్పారు. ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో చదివే 1-5 విద్యార్థులకు అల్పాహార పథకాన్ని ఇప్పటి వరకు చెన్నై, తిరువళ్లూరు జిల్లాల్లో అమలు చేస్తుండగా...ఇకపై రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించనున్నట్టు ప్రకటించారు.

# పాలన చేతగాకే.. గొంతునొక్కుతున్నారు

(మొదటి పేజీ తరువాయి)

పోలీస్‌స్టేషన్లకు తరలించారు. శాసనసభలో స్పీకర్‌ను అగౌరవపరిచే విధంగా జగదీశ్‌రెడ్డి ఎలాంటి వ్యాఖ్యలు చేయకపోయినా... ప్రభుత్వం కక్షపూరితంగా, పథకం ప్రకారమే ఆయనను సభ నుంచి సస్పెండ్ చేసిందని బీఆర్‌ఎస్ నేతలు మండిపడ్డారు. అధికారంలోకి వచ్చి 15 నెలలు కావస్తున్నా చెప్పుకునేందుకు ఒక్క మంచి పనికూడా లేనందునే.. కాంగ్రెస్ సర్కారు నియంతృత్వ ధోరణిలో వ్యవహరిస్తోందని విమర్శించారు. అసెంబ్లీని అడ్డాగా చేసుకుని అరాచకాలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో బీఆర్‌ఎస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేశాయి. నకిరేకల్, దేవరకొండ, మునుగోడులలో రాస్తారోకోతో నిరసన తెలిపాయి. హుజూర్‌నగర్, మఠంపల్లి, నేరేడుచర్లలో సీఎం రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మంచిర్యాల, భీమారం, రామకృష్ణాపూర్, ఆసిఫాబాద్, ఖానాపూర్‌లలో బీఆర్‌ఎస్ నేతలు నిరసనలు తెలిపారు. కాగా.. బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ మంచిర్యాలలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. మరోవైపు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మణుగూరు, ఇల్లందు, మధిర తదితర చోట్ల తీవ్రస్థాయిలో నిరసనలు తెలిపారు. పార్టీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్న బీఆర్‌ఎస్ కేడర్‌కు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి చేతకానితనం బయటపడొద్దనే బీఆర్‌ఎస్ నాయకులపై కుట్రలు చేస్తున్నారని ఒక ప్రకటనలో మండిపడ్డారు.

సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రకాశం - బాపట్ల
శనివారం 15-3-2025



## నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న మాజీ సింగల్ విండో చైర్మన్ బోయళ్ల..

పామూరు అస్త్రం మార్చి 14: పామూరు పట్టణం లోని స్థానిక అనిల్ గార్డెన్లో నల్లబోతుల రామాంజనేయులు (రిటైర్డ్ ఆర్మీ) కుమార్త నిశ్చితార్థ వేడుకల్లో చంద్రశేఖరపురం మాజీ సింగల్ విండో చైర్మన్ టిడిపి నాయకులు బోయళ్ల నారాయణరెడ్డి పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వరికుటి హనుమంతురావు,నల్లబోతుల చెన్నయ్య , పిక్కిలి మస్తానయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## కొవ్వూరు పట్టణ వైసీపీ అధ్యక్షునిగా చిట్టూరి అన్నవరం



కొవ్వూరు అస్త్రం ప్రతినిధి : కొవ్వూరు పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా చిట్టూరి అన్నవరం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని కొవ్వూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తలారి వెంకట్రావు తెలిపారు. శుక్రవారం కొవ్వూరు పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో కొవ్వూరు పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కొవ్వూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తలారి వెంకట్రావు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కొవ్వూరు మున్సిపల్ పరిధిలో పార్టీని మరింత బలోపేతం చేయడంలో భాగంగా నూతన కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, కొవ్వూరు పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా చిట్టూరి అన్నవరం ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ కోడూరు శివరామకృష్ణ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కంటమణి రమేష్ బాబు, నియోజకవర్గం అధికారిక ప్రతినిధి గంధం సాయి పత్తి నాగరాజు కొవ్వూరు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు అంకోలు లిల్లీ వెంకట పద్మ లీల , చీర అరుణ చొప్పఅప్పలనాయుడు, దేవ గుప్తాపు లక్ష్మణరావు, గుబతాల సురేష్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం



సింగరాయకొండ: అస్త్రం ప్రతినిధి: జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సింగరాయకొండలో కొండేపి నియోజకవర్గంలోజనసేన పార్టీ కార్యాలయం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జనసేన, టీడీపీ, బీజేపీ కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు హాజరై విజయవంతం చేశారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ సీనియర్ నాయకులు అడుసుమల్లి సుధాకర్ మాట్లాడుతూ, పార్టీ కార్యకలాపాలను ప్రజలకు మరింత దగ్గర చేయడానికి, అందరికీ అందుబాటులో ఉండే విధంగా పోలీస్ స్టేషన్ ఎదురుగా నియోజకవర్గ స్థాయి జనసేన పార్టీ కార్యాలయం ఏర్పాటు చేశామని తెలిపారు.జనసైనికులు, వీర మహిళలు తమ ప్రాంత సమస్యలను మంత్రివర్యులు డోలా బాల వీరాంజనేయ స్వామి దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు తెలిపారు. జనసేన పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా, నియోజకవర్గ స్థాయిలో కార్యాలయం ఏర్పాటు చేయడం ద్వారా పార్టీ కార్యకర్తలకు మరింత సౌలభ్యం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన ఆ నాయకులు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనముగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





### వేడుకల్లో పాల్గొన్న జనసేన పార్టీ నాయకులు

చంద్రశేఖరపురం అస్త్రం మార్చి 14: జనసేన పార్టీ 12 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ నాయకులు సమ్మన తిరుపతి ఆధ్వర్యంలో ఘనముగా జరుపుకున్నారు చంద్రశేఖరపురం మండల జనసేన పార్టీ నాయకులు బెంగళూరులో స్థిరపడి బెంగళూరులోని బెల్లందుర్ లో ఏర్పాటుచేసిన ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం నకు ముఖ్యఅతిథిగా సమ్మన రమణయ్య పాల్గొని జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు స్నేహితులు బంధుమిత్రులతో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల కోసం జనసేన పార్టీ పనిచేస్తుందన్నారు జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి జన సైనికులు ప్రాణాలు పణముగా పెట్టి ఎన్నికలలో 100% స్ట్రైక్ రేటుతో విజయం సాధించిందని అన్నారు మా అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులు, గ్రామాలలో రోడ్లు, గ్రామాలలో త్రాగునీటి వసతులు శరవేగంగా చేస్తూ గ్రామీణ ప్రాంతాల ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముందున్నాడన్నారు పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో జనసైనికులు అందరము కలిసి పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయుటకు కృషి చేస్తామని తెలిపారు అనంతరం కేక్ కట్ చేసి పంచి పెట్టారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు స్నేహితులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు









## ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో విద్యా సదస్సు

చంద్రశేఖరపురం అస్త్రం మార్చి 14: ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ ఉపాధ్యాయుల పాత్ర అనే అంశంపై గిద్దలూరులో ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన విద్యా సదస్సు కు సి యస్ పురం మండలం నుంచి దాదాపు 40 మందికి పైగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు 7 వాహనాలలో విస్తృతంగా తరలి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ సి యస్ పురం మండల శాఖ ప్రధాన కార్యదర్శి జె యస్ ఆనంద్ బాబు, జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ , ఏపీటీఎఫ్ నాయకులు కమ్మనేతి వేంకటేశ్వర్లు, జి రామకృష్ణ, జి మల్లికార్జున రాజు, దుడ్డు పున్నమ్మ, ఎలిజబెత్ , దారా మహేశ్వరి , తోట మమత, సౌజన్య, అనుషా రాణి, జి పుల్లయ్య , బత్తుల రవీంద్ర, బి చిన్న నారాయణ, కె చెన్నయ్య, డి సుబ్బరాయుడు, కె రామ సుబ్బారావు, బి శివప్రసాదాచారి, బి శ్రీనివాసులు, ఎలికా శ్రీనివాసులు, కొట్టే రవీంద్ర, ఇండ్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. విద్యారంగం ఎదుర్కొంటున్న పలు సవాళ్లను ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో నిర్వహించవలసిన పాత్రను ఏపీటీఎఫ్ అందించిన ఉద్యమ స్ఫూర్తిని ఉద్యమ చరిత్రను నేటితరం ఉపాధ్యాయులకు తెలియపరచి చైతన్యపరిచే విధంగా ఈ విద్యా సదస్సు నిర్వహణ జరిగినట్లు వారు తెలియజేశారు.

సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
4
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
శనివారం 15-3-2025

# గోవాడ షుగర్ ఫ్యాక్టరీ సమస్యలపై ఈ నెల 21 న మహాధర్నా

## రైతు, కార్మిక, ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానం.



చోడవరం : అస్త్రం ప్రతినిధి: గోవాడ సుగర్స్ ఫ్యాక్టరీ లోని సమస్యలపై ఈ నెల 21 న మహాధర్నా నిర్వహించనున్నట్లు కార్మిక, రైతు, ప్రజా సంఘం రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది. ఏ.పి.రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కర్రి అప్పారావు, రైతు కూలీ సంఘం నాయకులు మోహన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి డి వెంకన్న, సిఐటియు జిల్లా నాయకులు శ్రీనివాసరావు అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతూ గోవాడ షుగర్ ఫ్యాక్టరీ రైతులు, కార్మికుల బకాయిల చెల్లించాలని, ప్రభుత్వం ఫ్యాక్టరీ ఆధునికరణ కై నిధులు కేటాయించి ఆదుకోవాలని, తక్షణమే ఫ్యాక్టరీ రిపేర్లకు 35 కోట్ల రూపాయలు విడుదల చేయాలని డిమాండ్లు పై ఈ సమావేశం తీర్మానం చేసింది. ఫ్యాక్టరీని ఇక్కడ రైతాంగం, ప్రజలు కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని దీని కోసమే ఈనెల 21వ తేదీన గోవాడ ఫ్యాక్టరీ వద్ద మహా ధర్నాకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ మహా ధర్నాలో రైతులు, కార్మికులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ప్రభుత్వం, పాలకుల నిర్లక్ష్యంతో ఫ్యాక్టరీ పరిధిలోని రైతాంగం తీవ్ర ఇబ్బందులు పాలవుతున్నారని ఏ రోజు ఫ్యాక్టరీ ఆగిపోతుందో తెలియక తీసుకొచ్చిన చెరుకు ఎండకు ఎండి రికవరీ రాక రైతాంగం, ఫ్యాక్టరీ నష్టపోవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఏనాడు లేని ఈ దుస్థితి కి కారణమైన విధానాలపై రైతాంగం పెద్ద ఎత్తున పోరాడాలని అన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే వచ్చే సీజనకు చెరకు లేక ఫ్యాక్టరీ మూతపడే పరిస్థితి ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీ మూతపడితే ఈ ప్రాంతమంతా ఎడారిగా మీరే ప్రమాదం ఉందని వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని సహకారంగంలో నడుస్తున్న గోవాడ షుగర్ ఫ్యాక్టరీని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. రైతులు, కార్మికులు బకాయిలకై , ఆధునికరణకై ప్రభుత్వం తక్షణ సాయంగా 35 కోట్లు, ఆధునీకరణ కై 110 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ ఫ్యాక్టరీ లేకపోతే ఈ ప్రాంతంలో రైతులు, కార్మికులు రోడ్డున పడతారన్నారు. ఈ సమావేశానికి రైతు సంఘం నాయకులు ఎస్ వి.నాయుడు అధ్యక్షత వహించగా జి. నాయన బాబు, ఆర్ దేముడు నాయుడు, ఈ.ఎన్ మూర్తి, దేముళ్లు, డి తాతారావు, నర్సింగరావు, నాగిరెడ్డి సత్యనారాయణ, ఏ అప్పలనాయుడు, వి సత్యం, కోన మోహనరావు, దొర పాల్గొన్నారు.

# జగన్నాధస్వామి కి ప్రతేక పూజలు

## సర్పంచ్ పాండురంగస్వామి ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ సంబరాలు





ముంచంగిపుట్టు అస్త్రం ప్రతినిధి: అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచెన్ పూట మండలం దారెల పంచాయితీలో ఘనంగా హెూలీ సంబరాలు నిర్వహించారు .హెూలీ సందర్భంగా సాంస్కృతిగా కార్యక్రమాలు ఒరియా నాటికం గిరిజన దింస మూజిక్లతో ఆటపాటలతో జగన్నాథ స్వామి భక్తులు ఆనందంతో మునిగి తేలారు. ఈ సందర్భంగా టిడిపి డివిజన్ నాయకులు దారేలా సర్పంచ్ పాంగి.పాండురంగ స్వామి మాట్లాడుతూ పూరి లో వెలసిన జగన్నాధస్వామి ని 1962 సంవత్సరం నుండి జగన్నాథ స్వామిని ఆరాధిస్తూ పూజిస్తూ ఎంతో నమ్మకంగా జగన్నాథ స్వామి పండగలు జరుపుతారని దాంట్లో భాగంగానే జగన్నాథ స్వామికి ప్రత్యేక పూజలు చేస్తూ హెూలీ బూరుగు కర్రలతో కాల్చుతారని అనేకమంది వివిధ ప్రాంతాల్లో ఉన్నవారు ఒకే చోట కలిసి రంగులు ఒకరికొకరు పూసుకుంటూ వారి వారి అభిమానాన్ని చాటుకుంటారని అందరూ కలిసి జరుపుకునే పండగ హెూలీ అని అందరికీ హెూలీ శుభాకాంక్షలు అని టిడిపి డివిజన్ నాయకులు దారెల సర్పంచ్ పాండురంగ స్వామి అన్నారు ఈ కార్యక్రమంలో జగన్నాథ స్వామి భక్తులు ఉత్సవ కమిటీ సభ్యులు పాంగి ఆనందరావు,కాంతరి యువరాజు, సమరెడ్డి ఆనందరావు, పాంగి సూరిబాబు, శెట్టి సుమన్, శెట్టి ప్రవీణ్, దేవేంద్రుడు, వైకుంఠ రావు ,మత్య రాజు, లోహితాసు ,కాంతరి నాగరాజు, మురళి, అడికటియ బద్రి, మజ్జి శ్రీనివాస్, చవిటియ గోపాలం, శెట్టి భాస్కర్, ఆడికటియ ఈశ్వరరావు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జీసీసీ చైర్మన్ కిడారి కి శ్రీ రాముని ఆశీర్వాదం



దుంబ్రిగూడ అస్త్రం ప్రతినిధి : అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గం చింతపల్లి మండలంలో లోతుగెడ్డ పంచాయతీ లోతుగెడ్డ గ్రామంలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసి శ్రీరాములు వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు వారు విగ్రహ ప్రతిష్ట చేయడం ఈ ప్రాంతవాసులకు ఎంతో శుభ పరిణామమని శ్రీరాముని ఆశీస్సులు దీవెనలు శ్రీరాముని భక్తులందరికీ ఉండాలని అలాగే విగ్రహ ప్రతిష్ట చేసిన లోతుగడ్డ సర్పంచ్ చెంతర్ల. సునీల్ ను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని ప్రతి ఒక్కరూ భక్తి భావంతో ఉండాలని ఆధ్యాత్మికంగా ఉన్నప్పుడు మనశ్శాంతి దొరుకుతుందని మన జీవితం ప్రశాంతంగా ఉండాలంటే కచ్చితంగా భగవంతునికి నమ్మాలని మనస్శాంతి ఒక్క దేవాలయానికి వెళ్ళినప్పుడు మాత్రమే దొరుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వెంట జిసిసి డైరెక్టర్ బోర్ర నాగరాజు, టిడిపి సీనియర్ నాయకులు బేతాళుడు, సల్లంగి లక్ష్మణ్ రావు, బాకూర్ సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, దారేలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, అందిబ సర్పంచ్ తామరల సత్యనారాయణ, తాంగుల మహేష్, అప్పారావు, రాజు పాల్గొన్నారు.



## చోడవరంలో హెూళీ పౌర్ణమి సంబరాలు

చోడవరం అస్త్రం ప్రతినిధి: హెూలీ పౌర్ణమి సందర్భంగా శుక్రవారం రంగుల రంగేళి తో సంబరాలు జరుపుకున్నారు. అత్యంత ఆనంద ఉత్సాహాలు మధ్య చిన్న, పెద్ద తేడా లేకుండా రంగులను ఒకరిపై ఒకరు చల్లుకొని హెూలీ పూర్ణిమ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఫాల్గుణ శుద్ధ ఏకాదశి నాడు కలియుగ దైవం వెంకటేశ్వరని కళ్యాణం అనంతరం ఐదవ రోజున నాగవల్లి వసంతోత్సవం జరుపుకోవడం ఆనవాయితీ. కాల క్రమేణ రంగుల రంగేళీ గా రూపాంతరం చెందినదని నానుడి. గుడ్ ఫ్రైడే శు క్రవారం సెలవు దినం కావడంతో ఆడ, మగ చిన్న పెద్ద తారతమ్యాన్ని మరిచి ఒకరిపై ఒకరు రంగుల జల్లుకుంటూ హెూలీ శుభాకాంక్షలు తో ఆనందంగా గడిపారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



ముంచింగి పుట్టు అస్త్రం ప్రతినిధి: ముంచంగిపుట్టు మండలంలోని బంగారుమెట్ట పంచాయతి కుజబంగి గ్రామంలో జిల్లా పరిషత్ నిధులు5 లక్షలు వ్యయంతో120 మీటర్లు సీసీ రోడ్డు పనులలో స్థానిక సర్పంచ్ రత్న,ఎంపీటీసీ -కొండమ్మ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొంజన్నవార్డ్ మెంబర్స్ సోమన్న, నాగేష్, కాంతమ్మ, పీసా ఉపాధ్యక్షులు బాబుజి వైసీపీ నాయకులు మోహన్,జగన్నాథం,పరశురామ్ సీతారాం,నీలకంఠం గ్రామస్తులు పాల్గోన్నారు.

## కొనసాగుతున్న సిపిఎం ప్రజా చైతన్య యాత్ర

కాచిపేట అస్త్రం ప్రతినిధి: పాచిపెంట మండలంలో కొనసాగుతున్న ప్రజా చైతన్య యాత్రలు. పాచిపెంట మండలం మడవలస గ్రామంలో సిపిఎం స్థానిక నాయకులు సూకురు రామారావు, రెడ్డి పారమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్య వర్గ సభ్యులు ఎన్వై నాయుడు జిల్లా కమిటీ సభ్యులు కోరాడ ఈశ్వరరావు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్వై నాయుడు మాట్లాడుతూ ప్రజా చైతన్య యాత్రలో భాగంగా అనేక సమస్యలు వెలుగులోకి వస్తున్నాయని 15ఏ ళ్ల క్రిందట మడవలస,తురాయిపాడు 46 గిరిజన కుటుంబాలకు రెండు ఎకరాలు చొప్పున ప్రభుత్వం పట్టాలు ఇచ్చి నేటికీ భూమి చూపించకపోవడం దుర్మార్గమని పెద్ద గడ్డ జలాశయంలో సర్వం కోల్పోయి నిర్వాసితులైన గిరిజనులకు ఎటువంటి ఉపాధి లేక తీవ్రమైన కష్టాలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం ఇచ్చిన పట్టాలకు భూమి పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.నిర్వాసిత మత్స్యకారులకు వలలు, లైఫ్ జాకెట్స్ రక్షణ పరికరాలు సబ్సిడీ ద్వారా కల్పించి ఆదుకోవాలని అన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ప్రజా చైతన్య యాత్రలో వచ్చిన సమస్యలపై భవిష్యత్తు పోరాటాలను కొనసాగిస్తామని ప్రజలందరూ కూడా సమస్యల పరిష్కారం కోసం కథలాలని అన్నారు.ఈనెల 24న ఎమ్మార్వో కి సమస్యలు అన్నింటి పైన వినతి పత్రం ఇచ్చేందుకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోరాడ ఈశ్వరరావు స్థానిక నాయకులు సూకురు లక్ష్మణరావు, అడివమ్మా,కోడి కాలు త్రినాధ పాల్గొన్నారు.



5
సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
శనివారం 15-3-2025

# పిఎంజేవై ఇళ్లకు బిల్లును ఇప్పించండి



## జెడ్పీ చైర్ పర్సన్ సుభద్ర కు వినతి

ముంచంగిపుట్టు అస్త్రం ప్రతినిధి : తాము ప్రభుత్వం మంజూరు చేసిన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పిఎంజెవై) పథకం కింద ఇళ్లు నిర్మించుకున్న ఇప్పటివరకు ఒక్క పైసా కూడా బిల్లులు మంజూరు కాలేదని ముంచంగిపుట్టు మండలం బుంగాపుట్టు, కొటియాగూడ, పులి జల్మ, లక్ష్మీపురం, కెందుగూడ, అంట్లవాడ గ్రామస్తులు ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్రకి విన్నవించారు. ప్రభుత్వంతో మాట్లాడి పీఎంజేవై బిల్లును ఇప్పించాలని వారు అభ్యర్థించారు. శుక్రవారం జడ్పీ చైర్ పర్సన్ ముంచంగిపుట్టు మండలంలోని బుంగాపుట్టు, కొటియాగూడ, పులి జల్మ, లక్ష్మీపురం, కెందుగూడ, అంట్లవాడ గ్రామాలలో పర్యటించి స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామస్తులు అనేక సమస్యలను చైర్ పర్సన్ దృష్టికి తీసుకొచ్చారు. అందులో ప్రధానమైనది తమ గ్రామాలకు రహదారి సౌకర్యం ఏర్పాటు చేయాలని కొందరు విన్నవించారు. మరికొందరు పి ఎం జె వై ఇళ్లు నిర్మించుకున్న సరే ప్రభుత్వం తమకు బిల్లుల మంజూరు చేయలేదని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి ఇళ్లను నిర్మించుకున్నామని ప్రభుత్వం త్వరతగతిన బిల్లులు మంజూరు చేయకపోతే తమ ఆర్థిక పరిస్థితి మరింత దిగజారే అవకాశం ఉంటుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

**మా గ్రామాల్లో సర్వే జరగలేదు**

కూటమి ప్రభుత్వం దారిద్యరేఖకు దిగిన ఉన్న వారి వివరాలను సేకరిస్తూ ఎవరెవరు ఇల్లు ఇప్పటి వరకు నిర్మించుకోలేదన్న వివరాలపై సర్వే చేస్తున్న విషయం తెలిసిందే. ఈనెల 30వ తేదీతో ఆ సర్వే కూడా ముగియనుంది. అయితే తమ గ్రామాలలో ఇప్పటివరకు ఆ సర్వే జరగలేదని వారు సుభద్ర దృష్టికి తీసుకువచ్చారు. అన్ని గ్రామాల్లో సర్వే జరుగుతున్న తమ గ్రామాల్లో ఎందుకు విస్మరించారని వారి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సుభద్ర మాట్లాడుతూ ప్రజలు తెలియజేసిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. పీఎంజేవై పథకం కింద ఇళ్లు నిర్మించుకొని బిల్లులు రాని వారి విషయంపై కలెక్టర్ తో ప్రత్యేకంగా మాట్లాడి బిల్లులు మంజూరు అయ్యేలా చేస్తానన్నారు. తమ తమ గ్రామాల్లో ఇంతవరకు కూటమి ప్రభుత్వం ఎందుకు సర్వే నిర్వహించలేదన్న విషయంపై కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచు కిముడు నొబినా, ఎంపిటిసి వంతాల లక్ష్మి, వైయస్సార్సీపి అల్లూరి సీతారామరాజు జిల్లా కన్వీనర్ అరబీరు జగబంధు, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు పాంగి పద్మారావు, పెదగూడ సర్పంచ్ బాబురావు, ఎంపీటీసీ గణపతి, జోలాపుట్టు సర్పంచ్ నీలకంఠం, ఎంపీటీసీ కమల, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు వెంగడం రమేష్ , వైస్ ఎంపీపీ సిరగం భాగ్యవతి, మాకవరం సర్పంచ్ వంతల గంగాధరం, పనసపుట్టు సూపర్ సర్పంచ్ తిరుపతిరావు, వైఎస్ఆర్సిపి నాయకులు మూర్తి, సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ జయదేవ్ , వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి వంతల కొండలరావు, బరడ సర్పంచ్ వంతల పార్వతి, కిముడు నొబ్బు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఘనంగా అన్న సంతార్పన కార్యక్రమం

**చోడవరం అస్త్రం ప్రతినిధి :** చోడవరంలో నిర్వహించిన మహాశివరాత్రి ఉత్సవాలు ముగింపు సందర్భంగా శుక్రవారం మధ్యాహ్నం శ్రీ స్వయంభు గౌరీశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవదాయ శాఖ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి ఆయన కూడా స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. అంతకుముందు స్వామివారిని ఎమ్మెల్యే ప్రముఖ నేతలు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గూనూరు సురేష్, ప్రధాన అర్చకుడు కొడమంచిలి చలపతి, పార్టీ నాయకులు జి మల్లు నాయుడు,పి మల్లిక్ పాల్గొన్నారు.

## నాగులపల్లి గ్రోయిన్ మరమ్మతులు చేపట్టాలి

### అఖిలపక్ష నేతలు డిమాండ్



**అనకాపల్లి అస్త్రం ప్రతినిధి :** మండలంలోని మూలపేట గ్రామం శారద నది దగ్గర గల నాగులపల్లి గ్రోయిన్ ను గ్రామ అభివృద్ధి సాధన సమితి కన్వీనర్ కోన లక్ష్మణ్ ఆధ్వర్యంలో అఖిలపక్ష నేతలు, రైతులు సందర్శించి గ్రోయిన్ మరమ్మతులు వెంటనే చేపట్టాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనకాపల్లి పరిసర గ్రామాల రైతులకువ్యవసాయానికి సాగు నీరు, అనకాపల్లి పట్టణం మరియు పరిసర ప్రాంతాలకు తాగునీరు అందిస్తున్న నాగులాపల్లి గ్రోయిన్ దశాబ్ద కాలంగా శిథిలావస్థకు చేరి ఎటువంటి మరమ్మతులకు నోచుకోకపోవడం అత్యంత బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఏప్రిల్,మే, జూన్ వేసవిలో ఎండల తీవ్రతలు అధికంగా ఉండే అవకాశం ఉన్నందున నదుల్లో నీరు ఇంకిపోయి సుమారు 10 గ్రామాల ప్రజలు, పట్టణం ప్రాంత ప్రజలు,త్రాగునీరు, రైతులు వ్యవసాయానికి సాగునీరు అవసరాల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉన్నందునస్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, సంబంధించిన అధికారులు వెంటనే స్పందించి గ్రోయిన్ మరమ్మత్తులు చేపట్టిన యెడల రైతులతో కలిసి ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ అనకాపల్లి ఇన్ ఛార్జ్ కొణతాల హరినాథ్ బాబు, బహుజన సమాజ్ పార్టీ నియోజవర్గం ఇన్ ఛార్జ్ సూదికొండ మాణిక్యాలరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కార్యదర్శి కోరుబిల్లి శంకర్రావు, రైతులు బొర్ర రాజు, రాము పాల్గొన్నారు.




## సన్యాసిరావు మృతి కేసులో ముద్దాయి అరెస్టు

చోడవరం అస్త్రం ప్రతినిధి : చోడవరం బాలాజీ నగర్ వద్ద ఈనెల మూడో తేదీన ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన ఘర్షణలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన ఇందల సన్యాసిరావు మృతి కేసులో ముద్దాయిని శుక్రవారం అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు చోడవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ పి అప్పలరాజు తెలిపారు. శుక్రవారం సాయంత్రం అయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల మూడో తేదీ రాత్రి 9:30 గంటలకు ప్రాంతంలో చోడవరం బాలాజీ నగర్ ప్రాంతంలో ఇందలి సన్యాసిరావు,నెమాల హరి మధ్య గొడవ జరిగింది. ఆ గొడవలో నెమాల హరి, ఇందల సన్యాసిరావుని బలంగా చేతులుతో గుద్ది, క్రిందకి తోయడ%శీ% వలన ఇందల సన్యాసిరావు రోడ్డు పై పడి తలకు బలమై విశాఖ కేజీహెచ్ లో చికిత్స పొందుతూ ఈనెల 12వ తేదీన మృతిచెందరు. దీనికి సంబంధించి ఈ నెల నాలుగో తేదీన చోడవరం పోలీస్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా శుక్రవారం చోడవరం బానయ్య కోనేరు చెందిన ముద్దాయిని చోడవరం ఐటిఐ కాలేజీ సమీపంలో అరెస్ట్ చేసి కోర్టుకు తరలించగా రిమాండ్ విధించినట్టు తెలిపారు.

## వీరభద్రపేట రోడ్డు నిర్మాణానికి 84 లక్షలు మంజూరు

దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : మండలంలోని చింతలపూడి పంచాయతీ శివారు వీరభద్రపేట గిరిజన గ్రామానికి ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణమూర్తి రూ.85 లక్షలు మంజూరు చేశారు. దీంతో సర్పంచ్ దొమ్మంగి బోడమ్మ, మండల టీడీపీ అధ్యక్షుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ శు క్రవారం భూమి పూజ చేశారు. గత ప్రభుత్వం నుంచి గిరిజనులు వీరబద్రపేటకు రోడ్డు వేయాలని అనేకసార్లు నిరసనలు చేపట్టారు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి స్పందిస్తూ తక్షణమే నిధులు మంజూరు చేయడంతో పనులు ప్రారంభానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు దారి దేవుడు, టిడిపి యూత్ నాయకులు శంకర్, మూలగుమ్మి నారాయణ, టి. బుజ్జి బాబు, జంప కృష్ణ, దండ పైడయ్య, తేడా చిన్నారావు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.




# శిశు మరణాలతో అల్లాడిపోతున్న బల్లుగూడా

**పది రోజుల వ్యవధిలో ముగ్గురు చిన్నారులు మృతి!**

**వరుస శిశు మరణాలకు గల కారణాలను తేల్చాలని గ్రామస్తులు వేడుకోలు**

ముంచంగిపుట్టు అస్త్రం ప్రతినిధి : వరుస శిశు మరణాలతో అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండలం బాబుశాల పంచాయతీ బల్లుగూడ గ్రామ ప్రజలు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. గ్రామస్తులు అందించిన వివరాల ప్రకారం బాబుశాల పంచాయతీ బల్లుగూడ గ్రామానికి చెందిన చిన్నారులు పది రోజుల వ్యవధిలో వరుసగా వంతల సౌజన్య, పాంగి హర్సన్, కిల్లో మని అనే చిన్నారులు ఏడాది వ్యవధిలోని మృత్యువాత పడుతుండడంతో తల్లితండ్రులు కుటుంబకులు గ్రామస్తులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వారం క్రితం ఇద్దరి చిన్నారులు మృతి చెందగా గురువారం రాత్రి వంతల సౌజన్య అనే చిన్నారి మృతి చెందింది. ఏడాది వ్యవధిగల చిన్నారులు చిన్నపాటి జ్వరం వచ్చి హఠాత్తుగా మృతి చెందుతూ ఉండడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. చిన్నారులు హఠాత్తుగా మృతి చెందుతూ ఉండడంతో అసలు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొందని మృతి చెందిన తల్లితండ్రులు లచ్చన్న, బోదే, గణేశ్వరరావు, రాధమ్మ, రాంబాబు, కౌసల్యలు వాపోతున్నారు. మృతికి గల కారణాలు ఏమిటో కూడా అంతుచికటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే బల్లుగూడ గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి శిశు మరణాలను అదుపులోకి తీసుకురావాలని మరణాలు ఎందుకు సంభవిస్తుందో గ్రామంలో నెలకొన్న ఆందోళన పై వైద్యాధికారులు బహిర్గతం చేయాలని, ఏడాది వ్యవధిలో గల ముగ్గురు చిన్నారులు ఎందుకు చనిపోయారో తెలియని పరిస్థితి నెలకొందని, గ్రామంలో ఇంకా ఏడ తిన్నర లోపు పిల్లలు ఇంకా 15 మంది ఉన్నారని దీంతో భయం భయంగా గడుపుతున్నామని, ఇప్పటికైనా ప్రభుత్వ జిల్లా



వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్పందించి తక్షణమే బల్లుగూడ గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి శిశు మరణాలు సంభవించకుండా చూడాలని మృతి చెందిన చిన్నారుల తల్లితండ్రులతో పాటు గ్రామ పెద్దలు వంతల మోహన్, గోవింద్, కిలో ఆనంద్ లు ప్రభుత్వానికి వేడుకొనుచున్నారు.



సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
అస్త్రం
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
శనివారం 15-3-2025


# పిఠాపురం తరలివెళ్లిన జనసైనికులు



నాతవరం, అస్త్రం ప్రతినిధి : పిఠాపురంలో జరిగే జనసేన ఆవిర్భావ సభకు నర్సీపట్నం నియోజకవర్గ నుంచి ఆ పార్టీ సమన్వయకర్త, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర నేతృత్వంలో జన సైనికులు భారీ ఎత్తున తరలి వెళ్లారు. నియోజకవర్గం నాతవరం మండలం తాండవ జంక్షన్ నుంచి వందలాది వాహనాలపై భారీ ఎత్తున తరలి వెళ్లారు. వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో జన సైనికులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు ఓడి చక్రవర్తి, గొలుగొండ మండల అధ్యక్షులు గడ్డం దొరబాబు, నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, మాకవరపాలెం అధ్యక్షులు సేనపతి శేషు, పార్టీ సీనియర్ నాయకులు రేగుపల్ల శివ, ప్రగడ కృష్ణబాబు, సాలాదుల కృష్ణ బాబు, పార్టీ నియోజకవర్గ ఎస్టీ సెల్ కన్వీనర్ కోన నాగేశ్వరరావు పాల్గొన్నారు.




# దలాల్ స్ట్రీట్‌లో తగ్గిన ఐపీఓల సందడి..

దలాల్ స్ట్రీట్‌లో ఐపీఓల జోరు తగ్గింది. ఒకప్పుడు వారానికి సగటున ఐదారు కంపెనీలు పబ్లిక్ ఇష్యూల రూపంలో సందడి చేయగా.. ఇప్పుడా ఉత్సాహం నీరుగారిపోయింది. ఫిబ్రవరి 14న ఐపీఓకు వచ్చిన క్వాలిటీ పవర్ తర్వాత.. గడిచిన మూడు వారాలుగా మెయిన్ బోర్డ్ నుంచి ఒక్కటంటే ఒక్క కంపెనీ కూడా ఐపీఓ రాలేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. స్టాక్ మార్కెట్‌లో వరుస నష్టాలు, వాణిజ్య యుద్ధ భయాలు దీనికి కారణంగా తెలుస్తోంది. గతేడాది డిసెంబర్‌లో మెయిన్ బోర్డ్ నుంచి ఐపీఓకు వచ్చిన కంపెనీల సంఖ్య 16 ఉండగా.. ఈ ఏడాది జనవరి నాటికి ఆ సంఖ్య 5గా నమోదైంది. ఇక ఫిబ్రవరిలో నాలుగుకి పడిపోయింది. గతేడాదిలో మొత్తం 91 కంపెనీలు మార్కెట్ నుంచి ఏకంగా రూ.1.6 లక్షల కోట్లు సేకరించాయి. బలమైన రిటైల్ భాగస్వామ్యం, స్థిరమైన ఆర్థిక వ్యవస్థ ఇందుకు కారణం. అయితే గత రెండు నెలల నుంచి ఐపీఓల ఎంట్రీ తగ్గుముఖం పట్టింది. మార్కెట్లు తీవ్ర ఒడుదొడుకులను ఎదుర్కొంటున్న కారణంగా మదుపర్లకు కొత్త లిస్టింగ్‌లపై ఆసక్తి తగ్గుతోంది. ప్రస్తుతం ఉన్న పోర్ట్‌ఫోలియోలను మెరుగుపరుచుకోవడంపై మదుపర్లు దృష్టి సారిస్తున్నారని విశ్లేషకులు చెబుతున్నారు.

**శరీరం చెప్పినట్లు వినాలి.. పనిగంటలపై సౌమ్య స్వామినాథన్**

ప్రస్తుతం సెబీ నుంచి ఆమోదం పొందిన 45 కంపెనీలు మార్కెట్ నుంచి రూ.67,000 కోట్లకు పైగా నిధుల్ని సమీకరించాలని చూస్తున్నాయి. అయితే ఆయా కంపెనీలేవీ తమ ఐపీఓ ప్రణాళికలను ఇప్పటి వరకు ప్రకటించకపోవడం గమనార్హం. మరో 69 కంపెనీలు సెబీ ఆమోదం కోసం వేచి ఉన్నాయి. ఈ కంపెనీలు మొత్తం రూ.1.15 లక్షల కోట్లకు పైగా నిధుల్ని సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. అయితే ఇవన్నీ ఎప్పుడు మార్కెట్లోకి ఎంట్రీ ఇవ్వనున్నాయో తెలియదు.

**కారణమేంటి?**

ప్రస్తుతం ప్రపంచ మార్కెట్లను వాణిజ్య యుద్ధ భయాలు వెంటాడుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ తీసుకుంటున్న టారిఫ్ నిర్ణయాలు మదుపర్లలో ఆందోళన పెంచుతున్నాయి. దీనికితోడు దేశీయ మార్కెట్‌లో విదేశీ సంస్థాగత మదుపర్లు తమ పెట్టుబడులు క్రమంగా వెనక్కి తీసుకుంటున్నారు. ఇలా పెద్ద ఎత్తున పెట్టుబడులు తరలిపోవడంతో మన మార్కెట్‌పై ఒత్తిడి పెంచుతోంది. మరోవైపు రిటైల్ ఇన్వెస్టర్లకు ఐపీఓలపై ఆసక్తి తగ్గుతోందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. దీంతో మార్కెట్లు కాస్త కోలుకున్నాక ఐపీఓకు రావడం మంచిదని పలు కంపెనీలు భావిస్తున్నాయి. ఈ కారణాలు ఐపీఓ బూమ్ తగ్గడానికి కారణమని అనలిస్టులు విశ్లేషిస్తున్నారు.

# సిగరెట్ల వ్యాపారాన్ని విక్రయిస్తున్న ఫిలిప్ మోరిస్!




అమెరికా కేంద్రంగా 180 దేశాల్లో పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్న బహుళజాతి సంస్థ ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ ఇంక్, అమెరికాలోని తన సిగార్ (సిగరెట్ల) వ్యాపారాన్ని విక్రయించాలని భావిస్తున్నట్లు వార్తా సంస్థ బ్లూమ్‌బర్గ్ తెలిపింది. అమెరికా కేంద్రంగా 180 దేశాల్లో పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్న బహుళజాతి సంస్థ ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ ఇంక్, అమెరికాలోని తన సిగార్ (సిగరెట్ల) వ్యాపారాన్ని విక్రయించాలని భావిస్తున్నట్లు వార్తా సంస్థ బ్లూమ్‌బర్గ్ తెలిపింది. తద్వారా 1 బిలియన్ డాలర్ల (రూ.8700 కోట్ల)కు పైగా నిధులను రాబట్టుకోవాలని కంపెనీ భావిస్తోంది. ప్రస్తుతానికి చర్చలైతే జరుగుతున్నాయని.. ఇవి వ్యాపార విక్రయం దిశగా కచ్చితంగా వెళతాయని చెప్పలేమని సంబంధిత వ్యక్తులు వెల్లడించినట్లు సమాచారం. పొగ రహిత ఉత్పత్తుల దిశగా వెళుతున్నందునే, కంపెనీ ఈ నిర్ణయం తీసుకుంది. స్వీడిష్ మాచ్ ఏబీని 16 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేయడం 2023లో పూర్తయ్యింది. ఇందులో భాగంగా సిగార్ వ్యాపారం ఫిలిప్ చేతికి వచ్చింది. జిన్ నికోటిన్ పౌచెస్‌ను తన పోర్ట్‌ఫోలియోలో జత చేసుకోగలిగింది. ఈ ఒప్పందంతో సంప్రదాయ సిగరెట్ల నుంచి దూరంగా వెళ్లడానికి వీలైంది. 'పొగ' డబ్బులకు దూరంగా..డబ్బులు సంపాదించేందుకు పొగాకు ఉత్పత్తుల కంపెనీలు ఇతర మార్గాలను అన్వేషిస్తున్న తరుణంలో తాజా విక్రయ ప్రతిపాదన చోటుచేసుకోవడం గమనార్హం. ఇప్పటికీ మాల్‌బోరో, పార్లమెంట్ వంటి ప్రఖ్యాత సిగరెట్ బ్రాండ్లు ఫిలిప్ మోరిస్ వద్దే ఉన్నాయి. కంపెనీ ఎప్పటికైనా సిగరెట్ వ్యాపారాన్ని అమ్మేస్తుందని చీఫ్ ఎగ్జిక్యూటివ్ జాసెక్ ఓల్జాక్ గతంలో పేర్కొనడం గమనార్హం. ప్రస్తుతం కంపెనీ విక్రయాల్లో పొగ రహిత ఉత్పత్తుల వాటా 40% కాగా, 2030 కల్లా దీనిని మూడింట రెండొంతులకు చేర్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# అప్పుడు కొనలేకపోయారా? ఇప్పుడు కొనేయండి..



మంచి కెమెరా, డిస్‌ప్లే, పనితీరు, క్లీన్ యూజర్ ఎక్స్‌పీరియన్స్‌తో గతేడాది అత్యధికంగా అమ్ముడైన ఫోన్లలో ఒకటిగా నిలిచిన శాంసంగ్ గెలాక్సీ ఎస్ 24 అల్ట్రా ఫోన్ ఇప్పుడు భారీ తగ్గింపుతో లభిస్తోంది. అప్పట్లో అధిక ధర కారణంగా ఈ ప్రీమియమ్ ఫోన్‌ను కొనలేకపోయినవారు ఇప్పుడు కొనవచ్చు. శాంసంగ్ గెలాక్సీ ఎస్ 24 అల్ట్రా ఫోన్ ఇప్పుడు తగ్గింపు, బ్యాంక్ డిస్కౌంట్ల తరువాత రూ .93,000 కంటే తక్కువకు లభిస్తుంది. మార్కెట్లోకి శాంసంగ్ గెలాక్సీ ఎస్ 25 అల్ట్రా వచ్చినప్పటికీ గెలాక్సీ ఎస్ 24 అల్ట్రాకు క్రేజ్ అలాగే ఉంది. కాబట్టి మంచి కెమెరా, ఏఐ ఫీచర్లతో సరైన ఫ్లాగ్‌షిప్ స్మార్ట్‌ఫోన్‌పై భారీ డిస్కౌంట్ల కోసం చూస్తున్నట్లయితే అమెజాన్‌కి వెళ్లి ఈ డీల్ చూడవచ్చు.

**తగ్గింపు అలర్ట్**

శాంసంగ్ గెలాక్సీ ఎస్24 అల్ట్రా 12జీబీ ర్యామ్, 256జీబీ స్టోరేజ్ వేరియంట్ ధర ప్రస్తుతం అమెజాన్‌లో రూ.98,499గా ఉంది. లాంచ్ అయినప్పుడు దీని ధర రూ.1,29,999. అమెజాన్ పే ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్ కార్డును ఉపయోగిస్తే రూ.2,955 తగ్గింపు లభిస్తుంది. అలాగే కస్టమర్లు నో కాస్ట్ ఈఎంఐ (వడ్డీ ఆదా కోసం), రూ .4,775 నుండి ప్రారంభమయ్యే స్టాండర్డ్ ఈఎంఐ ప్లాన్లను ఎంచుకోవచ్చు. ఇక ఈ ఫోన్ కొనుగోలు కోసం మీరు మీ పాత ఫోన్ ఎక్స్ఛేంజ్ చేయవచ్చు. దీనికి ఆ ఫోన్ మోడల్, వర్కింగ్ కండీషన్, బ్రాండ్‌ను బట్టి రూ.22,800 వరకు పొందవచ్చు. యాడ్-ఆన్లుగా వినియోగదారులు రూ .6,999 టోటల్ ప్రొటెక్షన్ ప్లాన్‌ను కూడా ఎంచుకోవచ్చు.

**శాంసంగ్ గెలాక్సీ ఎస్24 అల్ట్రా స్పెసిఫికేషన్లు**

120 హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్ తో 6.8 అంగుళాల క్యూహెచ్ డీ అమోఎల్ఈడీ ప్యానెల్ ను ఇందులో అందించారు. ఈ డివైజ్ 2,600 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌తో వస్తుంది. స్నాప్ డ్రాగన్ 8 జెన్ 3 చిప్ సెట్‌పై నడుస్తుంది. ఇక బ్యాటరీ విషయానికి వస్తే.. 5,000 ఎంఏహెచ్ బ్యాటరీ, ఫాస్ట్ 45వాట్ ఛార్జింగ్‌ను సపోర్ట్ చేస్తుంది. ఈ డివైజ్ ఇప్పటికే లైవ్ ట్రాన్స్‌లేట్, సర్కిల్ టు సెర్చ్, నోట్ అసిస్ట్ వంటి గెలాక్సీ ఏఐ ఫీచర్లను అందిస్తోంది. రాబోయే ఆండ్రాయిడ్ 15 ఆధారిత వన్ యూఐ 7 అప్డేట్‌తో ఇది మరిన్ని ఏఐ ఫీచర్లను పొందుతుంది. కెమెరా విషయానికొస్తే.. 200 మెగాపిక్సెల్ ప్రైమరీ షూటర్, 50 మెగాపిక్సెల్ టెలిఫోటో లెన్స్ విత్ 5ఎక్స్ ఆప్టికల్ జూమ్, 12 మెగాపిక్సెల్ అల్ట్రావైడ్ లెన్స్ ఉన్నాయి. 3ఎక్స్ ఆప్టికల్ జూమ్‌తో పాటు అదనంగా 10 మెగాపిక్సెల్ టెలిఫోటో లెన్స్ లభిస్తుంది. ముందువైపు 12 మెగాపిక్సెల్ కెమెరాను అందించారు.

# బెస్ట్ సీఎన్‌జీ కార్లు: ధర రూ.10 లక్షల కంటే తక్కువే..

పెట్రోల్ ధరలు పెరగడం, సీఎన్‌జీ రీఫ్యూయలింగ్ స్టేషన్లు అందుబాటులోకి రావడం అన్నీ జరుగుతున్నాయి. ఈ తరుణంలో చాలామంది పెట్రోల్ కార్ల స్థానంలో సీఎన్‌జీ కార్లను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. ఈ కథనంలో రూ. 10 లక్షల కంటే తక్కువ ధర వద్ద లభించే ఉత్తమ సిఎన్‌జీ కార్లను గురించి తెలుసుకుందాం. ప్రస్తుతం భారతదేశంలో అందుబాటులో ఉన్న అత్యంత సరసమైన సీఎన్‌జీ కార్లలో ఒకటి 'మారుతి సుజుకి ఆల్టో కే10'. ఎల్ఎక్స్ఐ (ఓ), వీఎక్స్ఐ (ఓ) వేరియంట్లలో అందుబాటులో ఉన్న ఈ కారు ధరలు రూ. 5.8 లక్షలు, రూ. 6.04 లక్షలు. ఇందులోని 998 సీసీ నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజిన్ 5300 %తీజూఎ% వద్ద 56 % పవర్, 3400 %తీజూఎ% వద్ద 82.1 టార్క్ ప్రొడ్యూస్ చేస్తుంది. ఇది 5 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ ఆప్షన్ పొందుతుంది. ఈ కారు 33.85 కిమీ/కేజీ మైలేజ్ అందిస్తుందని సమాచారం.

**మారుతి సుజుకి ఎస్-ప్రెస్సో సీఎన్‌జీ**

ఇది కూడా ఎల్ఎక్స్ఐ (ఓ), వీఎక్స్ఐ (ఓ) అనే రెండు వేరియంట్లలో లభిస్తుంది. దీని ధరలు వరుసగా రూ. 5.91 లక్షలు, రూ. 6.11 లక్షలు. ఈ కారులో 998 సీసీ నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజిన్ ఉంటుంది. ఇది 56 పవర్, 82.1టార్క్ అందిస్తుంది. ఇంజిన్ 5 స్పీడ్ మాన్యువల్ గేర్‌బాక్స్ ఆప్షన్ పొందుతుంది. ఇది 32.73 కిమీ/కేజీ మైలేజ్ అందిస్తుంది.

**టాటా టియాగో సీఎన్‌జీ**

టాటా టియాగో సీఎన్‌జీ ధరలు రూ. 6 లక్షల నుంచి ప్రారంభమవుతాయి.

# కొత్త రకం ఫ్యాన్లు: వీటి గురించి తెలుసా?



వేసవిలో చాలామంది ఉపయోగించే క్యాప్స్ కూడా స్మార్ట్‌గా మారాయి. ఈ క్యాప్స్‌కు అటాచబుల్ మిని ఫ్యాన్ వస్తుంది. ముఖానికి కప్పుకొనే చోట ఈ ఫ్యాన్ ఉంటుంది. దీనికి సోలార్ ప్యానెల్స్ సహాయంతో పవర్ సరఫరా అవుతుంది. క్యాప్ ఎండకు ఎక్స్‌పోజ్ కాగానే ఆటోమేటిక్‌గా ఈ ఫ్యాన్స్ పనిచేస్తాయి. వీటిల్లో కొన్ని చార్జబుల్ స్టయిల్ మోడల్స్‌లోనూ లభిస్తున్నాయి. కంపెనీల్లో క్వాలిటీ బట్టి ధరల్లో తేడా ఉండొచ్చు. రివ్యూలను పరిశీలించి, కొనుగోలు చేసుకోవచ్చు.

**చేతిలోనే ఫ్యాన్స్**

విసనకర్రలను ఎక్కడికైనా తేలికగా తీసుకుపోగలిగినట్లే, ఈ మినీ ఫ్యాన్స్‌ను కూడా ఎక్కడికైనా సులువుగా తీసుకెళ్లవచ్చు. స్మార్ట్‌ఫోన్, పవర్ బ్యాంకు మాదిరిగానే ఈ మినీ ఫ్యాన్స్‌ను కూడా పాకెట్‌లో లేదా హ్యాండ్‌బ్యాగులో పెట్టుకోవచ్చు. మండుటెండల్లో ఇవి ఎంతగానో ఉపశమనాన్ని కలిగిస్తాయి. మల్టిపుల్ ఫ్యాన్ స్పీడ్స్‌కు తోడు రీచార్జబుల్ బ్యాటరీలు వీటిలో ఉంటాయి. వీటిలో కొన్ని యూఎస్‌బీ పవర్ సోర్స్‌కు కనెక్ట్ చేసుకుని కూడా వాడుకోవచ్చు. ఇలాంటి మినీ ఫ్యాన్స్‌లోనూ వివిధ రకాలు, స్టయిల్స్ ఉంటాయి. కొనుగోలు చేసే ముందు కాస్త నాణ్యత ప్రమాణాలను పరిశీలించడం మంచిది.

# ఎఫ్ ఖాతాలు బోగస్ కంపెనీలకు అనుసంధానం!

## డబ్బు లాగేందుకు సైబర్ నేరగాళ్ల పన్నాగం

## సొంతంగానే తొలగించుకునేలా ఈపీఎఫ్‌వో 'డీలింక్' ఆప్షన్

హైదరాబాద్: రాజధాని హైదరాబాద్‌కు చెందిన ఓ ఉద్యోగికి సైబర్ నేరగాళ్లు డబ్బు కోసం బెదిరిస్తూ కాల్ చేశారు. ఇవ్వనని చెప్పడంతో ఆయన పీఎఫ్ ఖాతా(యూఏఎన్)ను వారు బోగస్ కంపెనీకి అనుసంధానం చేశారు. ఆ విషయం తెలియని ఉద్యోగి మరో కంపెనీలో ఇంటర్వ్యూకు వెళ్లగా.. ఒకే సమయంలో రెండు కంపెనీల్లో పనిచేసినట్లు (మూన్‌లైటింగ్) సర్వీసు హిస్టరీలో కనిపించింది. దీంతో ఆయన ఉద్యోగావకాశం కోల్పోయారు. ఇలాంటి ఖాతాలను తొలగించాలంటే ఈపీఎఫ్‌వోకు పరిపాలన, సాంకేతిక అడ్డంకులు ఎదురయ్యేవి. ఇప్పుడు దీనికి పరిష్కారం లభించింది. ఉద్యోగులే సొంతంగా బోగస్ కంపెనీ వివరాలు తొలగించుకునేందుకు వీలుకల్పిస్తూ.. 'డీలింక్' ఆప్షన్ అందుబాటులోకి తెచ్చింది. ఈపీఎఫ్‌వో నిబంధనల ప్రకారం ఒక వ్యక్తి ఏకకాలంలో రెండు సంస్థల్లో పనిచేయకూడదు. దీన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరస్థులు.. ఉద్యోగులను డబ్బు డిమాండ్ చేస్తున్నారు. ఇవ్వని ఉద్యోగుల పీఎఫ్ ఖాతాలను ఒడిశా, యూపీ, రాజస్థాన్, గుజరాత్ తదితర రాష్ట్రాల్లో నమోదైన బోగస్ కంపెనీల్లో పనిచేస్తున్నట్లు లింకు చేశారు. ఇలాంటి మోసాలపై ఇటీవల ఈపీఎఫ్‌కు, పోలీసులకు ఫిర్యాదులు పెరిగాయి. పీఎఫ్ ఖాతాకు అనుసంధానమైన బోగస్ కంపెనీల వివరాలు తొలగించాలంటే ప్రాంతీయ కార్యాలయ సిబ్బంది క్షేత్రస్థాయిలో విచారించి నిర్ణయం తీసుకోవాల్సి వచ్చేది. ఈపీఎఫ్‌వో ఇప్పుడు ఈ పద్ధతిని మార్చింది. చందాదారులకు తెలియకుండా పీఎఫ్ ఖాతాకు అనుసంధానమైన బోగస్ కంపెనీల వివరాలను వారే వ్యక్తిగతంగా తొలగించుకునే ఆప్షన్‌ను అమలులోకి తెచ్చింది.

**డీలింక్ ఎలా చేయాలంటే...**

చందాదారులు ఈపీఎఫ్ మెంబర్ పోర్టల్‌లో యూఏఎన్ నంబరు, పాస్‌వర్డ్ నమోదు చేసి లాగిన్ కావాలి. తరువాత హోంపేజీలోని 'వ్యూ' ఆప్షన్‌లో ఉండే 'సర్వీస్ హిస్టరీ' మెనూ ఎంచుకోవాలి. ఈ సర్వీసు హిస్టరీలో తెలియకుండా పీఎఫ్ ఖాతా లింకు అయిన కంపెనీ వివరాలతో పాటు ఆ పక్కనే 'డీలింక్' ఆప్షన్ ఉంటుంది. డీలింక్‌ను ఎంపిక చేసుకున్న తరువాత ఆధార్ అనుసంధాన మొబైల్ నంబరుకు ఓటీపీ వస్తుంది. ఈ ఓటీపీని నమోదు చేస్తే డీలింక్ ప్రక్రియ పూర్తవుతుంది. తర్వాత సర్వీసు హిస్టరీలో చూస్తే డీలింక్ అయిన కంపెనీ వివరాలు కనిపించవు. ఒకవేళ ఉద్యోగి నిజంగానే రెండు కంపెనీల్లో పనిచేస్తే (మూన్‌లైటింగ్).. రెండు సంస్థలూ ఈపీఎఫ్ చందా చెల్లించినట్లు రికార్డుల్లో నమోదైతే డీలింక్ చేయాలనుకున్నా వీలుకాదు.